ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

హైదరాబాద్ | సంపుటి : 2 సంచిక : 321 | ఎడిటర్ గద్దం నాగరాజు గౌడ్ | సోమవారం ,09,జూన్ 2025 | వెల :రూ. 5:00




## నేటి ప్రజావాణి రద్దు



వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,8జూన్,తరంగాలు: వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టరేట్ కు రావద్దని కలెక్టర్ కోరారు

## మాగంటి గోపీనాథ్‌కు
# కన్నీటి వీడ్కోలు



**హైదరాబాద్, జూన్ 8,తరంగాలు** :గుండెపోటుతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాల్ని నిర్వహించారు. తుది వీడ్కోలుకు తరలివచ్చిన వివిధ



పార్టీల నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు నివాళులర్పించారు.

### భావోద్వేగానికి గురైన మాజీ సీఎం కేసీఆర్?

ఎర్రవల్లి నుంచి మాదాపూర్‌లోని గోపినాథ్ నివాసానికి వచ్చిన బీఆర్ఎస్? అధినేత కేసీఆర్? మాగంటి పార్థివదేహానికి

2

## ఎమ్మెల్యే మాగంటి అంతిమయాత్రలో పాల్గొన్న

ఎంపీ వద్దిరాజు,మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు, పువ్వాడ, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే సండ్ర తదితర ప్రముఖులు





**హైదరాబాద్, జూన్ 8,తరంగాలు** :రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమయాత్రలో పాల్గొని అంత్యక్రియలకు హాజరయ్యారు.మాదాపూర్ డాక్టర్స్ కాలనీలోని గోపీనాథ్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర

2

# మాగంటి గోపినాథ్‌కు కన్నీటి వీడ్కోలు

**(మొదటి తరువాయి)** పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపినాథ్ భౌతికకాయాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. అక్కడే ఉన్న గోపినాథ్ కుమారుడిని దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. గోపినాథ్ అకాల మరణం తీవ్రంగా కలిచివేసిందన్న బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాగంటి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మాగంటి మృతి పట్ల బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సంతాపం తెలిపారు



# ఎమ్మెల్యే మాగంటి అంతిమయాత్రలో........

**(మొదటి తరువాయి)** మాదాపూర్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్,ఫిల్మ్ నగర్ మీదుగా మహా ప్రస్థానం చేరుకుంది.ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తదితరులతో కలిసి గోపీనాథ్ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి ఘనంగా





నివాళులర్పించారు.స్వర్గీయ గోపీనాథ్ అంతిమయాత్రలో ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, మల్లారెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్ రెడ్డి, మాణిక్ రావులతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, అల్లూరి లక్ష్మణ్‌లకు

# శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హైదరాబాద్, జూన్ 8,తరంగాలు:** హైదరాబాద్ లోని మంత్రి నివాసం నందు నూతనంగా మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగామంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అల్లూరి లక్ష్మణ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాద సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, గడ్డం విష్ణువర్ధన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

# నిరంతర ప్రక్రియ

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసిన వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్**



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 8,తరంగాలు :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని దశలవారీగా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.ఆదివారం వర్ధన్నపేట మండలంలోని రంధన్ తండా, చంద్రు తండా,ఇల్లంద, కట్రీయాల,చెన్నారం,దివిటిపెల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బాగంగా మంజూరు అయిన ఇండ్ల నిర్మాణాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ముగ్గులు పోయడం జరిగింది.ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజక వర్గ అభివృధి ప్రదాత,పేదల పెన్నిధి,బలహీన వర్గాల ఆశా జ్యోతి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండలంలో మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గులు పోయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుబండారి సతీష్ గౌడ్, కునూర్ సుధాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,మైనార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎండి అక్బర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపెల్లి రవీందర్,తీగల సునీత గౌడ్, తాటికాయల కుమారస్వామి,దొమ్మటి రాము గౌడ్,ఎలికట్టే చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి పట్ల ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్, జూన్ 8,తరంగాలు**బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాగంటి గోపీనాథ్ ను ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతుండగా మృతి చెందినట్లు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. గోపినాథ్ మృతి పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని అన్నారు.మాగంటి గోపినాథ్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రముఖ న్యాయవాది,ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్

**హనుమకొండ ప్రతినిధి, జూన్ 08,తరంగాలు:** మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన మాదాసి పెద్ద కట్టమ్మ (72) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్)వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ బాధిత కుటుంబ సభ్యులనుపరామర్శించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,నాయకులు మాదాసి శ్రీనివాస్,జినుక అశోక్, మాదాసి సుదర్శన్,మాదాసి సుధాకర్,మాదాసి శంకరయ్య, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన దంపతులను ఆశీర్వదించిన

### టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



**వరంగల్ ప్రతినిధి, జూన్ 08,తరంగాలు** :నూతన దంపతులను టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఆశీర్వదించారు.ఆదివారం హన్మకొండ మణిద్వీప గార్డెన్ లో జరిగిన ఐనవోలు గ్రామానికి చెందిన మోలుగురి బాబు కుమారుడి వివాహ వేడుకకు, భీమారం తులసి గార్డెన్స్ లో జరిగిన వనమాల కనపర్తి గ్రామానికి చెందిన ముత్తినేని రవి కుమార్తె వివాహా వేడుకకు మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యక్తిగత సహాయకులు అనిల్ రిసెప్షన్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు నూతన దంపతులను ఆశీర్వదించారు.



## మృతుడి కుటుంబానికి ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



**కేసముద్రం, జూన్ 08,( తరంగాలు)**కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధనసరికి చెందిన కొండ నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.కేసముద్రం జడ్పీ హైస్కూల్ లో నాగయ్యతో కలిసి చదువుకున్న 2002-03 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మృతుడి భార్య,ఇద్దరు కూతుర్లకు 21 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిగిరి చిన్న సాంబయ్య,జక్కుల ఉదయ్,కళింగరాజు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఖిలావరంగల్, జూన్ 8, తరంగాలు:**పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వరంగల్ నగరం లోని రంగశాయిపేట శారదా విద్యా నిలయం హై స్కూల్ 2006-2007 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో జరిగింది.చిన్ననాటి స్నేహితులు... 19 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్ననాటి తరగతి గది జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు అలైబలై చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కొమ్మినేని భూపాల్ రావు, వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు.



ఈ సందర్భంగా భూపాల్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ మీ అందరికీ మా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులంతా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదలక్ష్మి ఉపాధ్యాయులు వంచనగిరి వెంకటేశ్వర్లు, గంగు కిషన్ ప్రసాద్, కుమ్మరి బాబురావు, కోల రాము, పంచకం నర్సయ్య, గంగు సంధ్యారాణి, గుండు ఉమాదేవి, పుష్పలత, పూర్వ విద్యార్థులు పాకాల శ్రీనివాస్, కత్తెరపెల్లి విక్రమ్, వడ్లకొండ విజయ్, రాయపురపు మురళీకృష్ణ, గొంతి వంశీకృష్ణ, గౌతం, పంతంగి మౌనిక, వనం మౌనిక, సిహెచ్ రాధిక, హీనా కౌసర్, 25 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో

# సామాజిక న్యాయానికి పెద్దపీట

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**

**వరంగల్ ప్రతినిధి, జూన్ 08,తరంగాలు** :కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం లభిస్తుందని మంత్రివర్గ విస్తరణలో సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయమే ఇందుకు నిదర్శనమని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక



న్యాయానికి పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలైన మాల, మాదిగ, ముదిరాజ్, లంబాడ వర్గాలకు చెందిన చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ శాసనసభ్యులు వాటి శ్రీహరి , డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రు నాయక్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయానికి కొదవలేదని మరోసారి రుజువైందని అన్నారు మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు యావత్ తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

# అధిక దిగుబడికి వరిని ముందుగా సాగు చేయాలి

**వరంగల్ ప్రతినిధి, జూన్ 08,తరంగాలు** : మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్లు మరియు చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు.మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్ ప్రభుత్వ పథకాలు, ఎండాబీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిల్లలో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి నమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు



అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి

ఎంచుకోవాలని సూచించారు.కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డా. దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు

# పేదోడి జీవిత కళ

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

**జఫర్గడ్ ప్రతినిధి, జూన్ 8,(తరంగాలు):**ఇందిరమ్మ ఇల్లు - పేదోడి జీవిత కళ అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య అన్నారు.మండల కేంద్రంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీ అందుకున్న లబ్ధిదారుల నూతన గృహ నిర్మాణానికి భూమి పూజలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారును ఉద్దేశించే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకొని ప్రభుత్వం ఇచ్చే నియమ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకొని ఎటువంటి సాంకేతిక ఆటంకాలు రాకుండా గృహ నిర్మాణం చేసుకొని ఇందిరమ్మ రాజ్యంలో సంతోషంగా నీ కుటుంబం ఉండాలని,అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## స్వామివివేకానంద విగ్రహావిష్కరణ



**కల్వకుర్తి ,జూన్ 8 తరంగాలు ప్రతినిధి.**రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి, ద్యాప అనం త్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ ముదిరాజ్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది, అనంతరం జరిగిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగిస్తూ యువత స్వామి వివేకానంద భారతదేశంలోని యువతకు రోల్ మోడల్, భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ దేశాలు గుర్తించుకునే స్థాయిలో మాట్లాడి మెప్పించారు.యువత వివేకానంద చూపించిన మార్గంలో నడవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమన్ గల్ మాజీ జడ్పిటిసి కండే హరిప్రసాద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండలంలోని మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

## అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**కద్తాల్. జూన్ 8. తరంగాలు ప్రతినిధి.**గట్టు ఇప్పలపల్లి.వాస్తవ్యులు కోల ఎల్లమ్మ. పరమపదించిన విషయము తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడి వారి ఆత్మకు శాంతిచేకూరాలని కోరుతూ దహన సంస్కారాలు నిమిత్తం3000రూపాయలు గట్టిప్పల్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది.తలకొండపల్లి నియోజకవర్గం లో ఎవరికీ ఎలాంటి ఆపద ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అట్టి కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సాయం చేస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రేణు రెడ్డి మిన్నల దామోదర్ మట్ట అంజయ్య శేట్టి రాజశేఖర్ ఆలూరి చంద్రమౌళి ముకురాల నరేందర్ గౌడ్ దేశమని రాములు దేరంగుల శ్రీశైలం ఆలకుంట రామచంద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

తరంగాలు జాతీయ దినపత్రిక
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

### పేదింటోడి సొంతింటి కళ నెరవేర్చడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**అర్హులందరికీ దశల వారీగా**
**ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం**
**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**చెన్నారావుపేట,జూన్ 8,(తరంగాలు):**చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మా ఇండ్లకు ముగ్గులు పోసి పత్రాలు అందించి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని దశాబ్ద కాలం తర్వాత పేదోడు సొంతింటి నిర్మాణాలు చేపడుతున్నాడని అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి అన్నారు.. ఆదివారం మండల కేంద్రంలో మరియు అక్కల్ చెడ(కట్టాయ పెల్లి)లో ఇందిరమ్మ లబ్ధిదారులు లక్కా నాగ రాణి రాజు జిడ్డి తిరుమల ప్రవీణ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజలు చేసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమని ఆయన కొనియాడారు. పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని 5 లక్షల రూపాయలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ కుటుంబ పార్టీ పేదోడి ఇంటి కళను నెరవేర్చలేక నిర్వీర్యం అయిందన్నారు... గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మించలేక పోయారన్నారు.నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుటకు సిద్ధంగా







కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు ందన్నారు..నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు..అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాధపడవలసిన అవసరం లేదని త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యులు మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి మాజీ ఎంపిపి మండల ఉపాధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అద్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఆయా గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి లు గ్రామ పంచాయతీ సిబ్బంది ఇందిరమ్మ లబ్ది దారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన


రాబోయే ఎలక్షన్ లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారు.కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్




**కడ్తాల్. జూన్ 8 తరంగాలు ప్రతినిది:** ,కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలన కు ప్రజలే రాబోయే ఎలక్షన్ లో తగిన బుద్ధి చెప్తారని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు.రేవంత్ సర్కార్ అధికారంలోకి రాకముందు అనేక మాయ మాటలు చెప్పి గిరిజనులను మోసం చేసిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.కాంగ్రెస్ సర్కార్ గిరిజనులకు ఇచ్చిన హామీలలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు.తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు.ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గిరిజన సమావేశానికి హాజరుకావడానికి వెళుతున్న దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తనను అరెస్టు చేసినంత మాత్రాన ఉద్యమం ఆపి ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా

# రడం శ్రీనివాస్ గౌడ్





**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం, జూన్ 08, (తరంగాలు)**: గౌడ సంక్షేమ సంఘం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ సర్వసభ్య సమావేశం శ్రీ వివేకవర్ధిని విద్యాలయం (కేసముద్రం విలేజ్ )ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రాబోయే మూడు సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా రడం శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కదిర శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి పెదగాని సురేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు గా ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్,గాజగోని వీరన్న గౌడ్ కార్యదర్శులుగా చింతనూరి సతీష్ గౌడ్,ఊటుకూరి రవిశంకర్ గౌడ్,సహాయ కోశాధికారి మచ్చిక అశోక్ గౌడ్ ముఖ్య సలహాదారులుగా రడం పెద్ద వెంకన్న గౌడ్,రడం చిన్న వెంకన్న గౌడ్,చిర్ర యాకాంతం గౌడ్,ఊటుకూరి అశోక్ గౌడ్,కొత్త శ్రీనివాస్ గౌడ్,పై కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.అనంతరం అధ్యక్షులు రడం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్స్ అందరూ ఐకమత్యంతో మెలగాలని జనాభా దామాషా ప్రకారం మన వాటాను మనం సాధించుకోవాలని,రాజ్యాధికారంలో వాటా సాధించాలని అందుకోసం గౌడ కులస్తులందరూ ఐకమత్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, జూన్ 8,తరంగాలు**

నూతన వధూవరులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశీర్వదించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఎమ్మెల్యే వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ మల్లెపాక హరీష్ సోదరిమణి మల్లెపాక స్వప్న - నరేష్ ల వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, తూల్ల రవి,మల్లెపాక సమ్మయ్య, ఎండి అక్బర్, మరుపట్ల సాయికుమార్, గడ్డం సమ్మయ్య, గుంటి కుమారస్వామి, ఎద్దు శ్రీనివాస్,జోగుల పరిసరాలు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పేదింటికి పండుగ రోజు

మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్





**చెన్నారావుపేట జూన్ 8 (తరంగాలు)**కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆదివారం పేద కుటుంబాలకు పండుగ రోజని ఆదివారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల ముగ్గులు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన అన్నారు..చెన్నారావుపేట మండల కేంద్రంలో చెవ్వ సంగీతమల్లి ఖార్జున్ పిట్టల సాంబా లక్ష్మీ దూపటి సరళ ఇందిరమ్మ లబ్ధిదారులకు మరియు ఉప్పరపల్లి గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ముగ్గులు ఇంటి పత్రాలు అందించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు లబ్ధిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని ఆయన అన్నారు..మరి కొద్ది రోజుల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గానికి ఇళ్ళ మంజూరు చేస్తారని అన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు ధోని కమలమ్మ ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తిరుపతి రెడ్డి. ఏ. ఈ భవ్య శ్రీ. గ్రామపంచాయతీ సెక్రటరీ కృష్ణంరాజు.అందే వెంకటేశ్వర్లు. వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్. పెరుమళ్ళ మల్లారెడ్డి. కాసాని రమేష్. జయేందర్ రెడ్డి. నారాయణ రెడ్డి. కొల విజయ్. గుగులోత్ నాని .రాజు .శివ. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత సదస్సు



**మహబూబాబాద్,ప్రతినిధి, జూన్08,(తరంగాలు)**భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే వర్క్ షాప్ (సదస్సు)ను స్థానిక వాగ్దేవి కాలేజ్, హనుమకొండలో తెలంగాణ ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కార్యదర్శి శివరామకృష్ణ,కోశాధికారి మాధవి లత, సౌత్ రీజినల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం శాస్త్రి, సౌత్ రీజినల్ జాయింట్ సెక్రెటరీ ఈడీ నాగరాజు, రీజినల్ సెక్రటరీ సంస్కార్ నల్లాని ప్రభాకర్ రెడ్డి, సేవా ప్రాజెక్టు కన్వీనర్ వివి నాగేందర్,ఓరుగల్లు శాఖ అధ్యక్షులు సుధీర్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, మానుకోట శాఖ అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు, కార్యదర్శి వోబ్బిలి శెట్టి రామకృష్ణ, కోశాధికారి జై ప్రకాష్ లోయ, మహిళా ప్రముఖ్ కవిత సుమారు 70 మంది సభ్యులు పాల్గొన్నారు